# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- జల్‌పల్లిని అభివృద్ధి చేశాం
- నూతనంగా దవాఖాన నిర్మించాం
- మంత్రి సబితా ఇంద్రారెడ్డి



పహాడీషరీఫ్‌లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట,అక్టోబర్30: జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి సీఎం కేసీఆర్ 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయించిన విషయాన్ని గుర్తుంచుకొని బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని పహాడీషరీఫ్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కార్తీక్ రెడ్డి, కౌశిక్ రెడ్డిలతో కలిసి మంత్రి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో నాలుగు వేల మందికి షాదీ ముబారక్ చెక్కులను అందజేసినట్లు గుర్తు చేశారు. ఐదు కోట్లతో పాఠశాలను నిర్మించామన్నారు. పహాడీషరీఫ్ దర్గాకు ర్యాంప్ ఏర్పాటు చేయడానికి రూ. 14 కోట్లు కేటాయించి పనులు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి ఓటరును కలిసి బీఆర్ఎస్‌కు ఓట్లు వేయించే విధంగా కార్యకర్తలు చొరవ తీసుకోవాలన్నారు. మరోసారి అవకాశం ఇస్తే జల్‌పల్లి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయిస్తామన్నారు. తప్పుడు వాగ్దానాలు చేసే వారి మాటలను నమ్మకూడదన్నారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. ఓటమి భయంతో ప్రతి పక్షాలు దాడులకు పాల్పడుతున్నారని మండి పడ్డారు. ప్రజా స్వామ్యంలో దాడులకు తావు లేదన్నారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ నాయకులు షంషీద్ దీన్, ఈసూప్ పటేల్ తదితరులు ఉన్నారు.

### సబితా ఇంద్రారెడ్డి విజయం ఖాయం

కందుకూరు, అక్టోబర్ 30 : మంత్రి సబితా ఇంద్రారెడ్డి విజయం ఖాయమని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి అన్నారు. పార్టీ సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీ నర్సింహారెడ్డిలతో కలిసి సబితా ఇంద్రారెడ్డి గెలుపు కోసం సోమవారం కొత్తగూడ, జైత్వారం, గూడూరు, తదితర గ్రామాల్లో పార్టీ కార్యాలయాలను ప్రారంభించి ప్రచారం చేశారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలిపిస్తే అభివృద్ధి జరుగుతుందని, పొరపాటున ప్రతి పక్షాల అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి కుంటుపడుతుందని తెలిపారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్, బీజేపీల అభ్యర్థులు ఇష్టాను సారంగా మాట్లాడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్. మాజీ డైరెక్టర్ సామ ప్రకాశ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాయిచెట్టు యాదయ్య, సీనియర్ నాయకులు లచ్చానాయక్, చిర్ర సాయిలు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎర్రబైరు సదా లక్ష్మీ, శ్రీలత, ఎర్రబైరు పల్లారెడ్డి, శ్రీహరి,యూత్ నాయకులు విఘ్నేశ్వర్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనరు బొక్క దీక్షిత్‌రెడ్డి, పిట్టల యాదయ్య, కల్లెం సదానంద్‌గౌడ్, డైరెక్టరు పాండురంగారెడ్డి, మాజీ సర్పంచ్‌లు,పర్వతాల్ యాదవ్, జంగయ్య. దేవేందర్, మక్తాల వెంకటేశ్‌గౌడ్, మైనార్టీ నాయకులు అంజద్, అజ్జు ,తల్లోజు లక్ష్మణా చారి, బుగ్గరాములు, మైసయ్య, జంగయ్య, శంకర్, మల్లారెడ్డి, మహిపాల్‌రెడ్డి, ఖలీల్, మైఘనాత్‌రెడ్డి, పొట్టి ఆనంద్, డీల్లి శ్రీధర్ ముదిరాజ్, శ్రీశైలం , గండు నర్సింహ, మహేందర్, శంకర్, శ్రీపాల్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, బక్క రాజు, భూసాల్‌రెడ్డి, బాబు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

### బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయం ఖాయం..

ఆర్కేపురం, అక్టోబర్ 30 : మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి సబితాఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని సరూర్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు కోరారు. సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలని సోమవారం సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ, హుడా కాంప్లెక్స్, ఎంప్లాయిస్ కాలనీ, అంబేద్కర్‌నగర్, పంజాల అనిల్ కుమార్ కాలనీలో మంత్రి సబితాఇంద్రారెడ్డి తనయుడు కళ్యాణ్‌రెడ్డితో కలిసి బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావాలని, మహేశ్వరం ఎమ్మెల్యేగా సబితాఇంద్రారెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బేర బాలకిషన్, పారుపల్లి అనితాదయాకర్‌రెడ్డి, లోకసాని కొండల్‌రెడ్డి, ఇంటూరి అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కొత్తగూడలో ప్రచారం చేస్తున్న పార్టీ మండలాధ్యక్షుడు జయేందర్ ముదిరాజ్



సబితకు మద్దతుగా సరూర్‌నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# కాంగ్రెస్, బీజేపీలకు డిపాజిట్లు రావొద్దు

కందుకూరు.అక్టోబర్ 30 : బీఆర్ఎస్ పార్టీకి ఉజ్వల భవిష్యత్ ఉందని రాష్ట్ర యువజన విభాగం నాయకులు కార్తీక్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నేదునూరు,పులిమామిడి గ్రామాలకు చెందిన దాదాపుగా 30 మందికి పైగా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఆ పార్టీకి రాజీనామాలు చేసి కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి విజయానికి కృషి చేయాలి కోరారు. కాంగ్రెస్, బీజేపీల అభ్యర్థులు విద్యాశాఖ మంత్రిపై విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. వారు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీల అభ్యర్థులకు డిపాజిట్ రాకుండా చేయాలని కోరారు. మైనార్టీ నాయకులు ఎండీ దావుద్, మీనాజ్ పటేల్, మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండీ అలీ, ఎండీ జాంగీర్, ఎండీ అప్సర్, మజీద్, నవాబ్, రషీద్,జావిద్, అప్సర్, నయిమ్, అబ్దుల్, లతీఫ్, మన్వర్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన నేదునూరు, పులిమామిడిలకు చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు

## దసరా మేళాను విజయవంతం చేయాలి



దసరా మేళా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కందగట్ల స్వామి

ఆర్కేపురం, అక్టోబర్ 30 : పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్ ఆధ్వర్యంలో నవంబర్ 5న జరిగే 21వ పద్మశాలి దసరా మేళాకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను సోమవారం సరూర్‌నగర్ హుడా కాంప్లెక్స్‌లోని సంఘం కార్యాలయం వద్ద అఖిల భారత పద్మాశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 సంవత్సరాల నుంచి పద్మశాలి సమాజ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పద్మశాలి దసరా మేళాను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సంఘం అధ్యక్షుడు పున్న గణేశ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జరగబోతున్న మేళాకు ఎమ్మెల్సీ రమణ, వరంగల్ మేయర్ సుధారాణి, మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్, జౌళి అభివృద్ధి సంస్థ చైర్మన్ గూడూరు ప్రవీణ్, మధ్యప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల నరహరి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ దసరా మేళా ఆటోనగర్‌లోని హరిణ వనస్థలి ఆవరణలోని అనన్య ఏవో పార్కులో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ వాల్ పోస్టర్ ఆవిష్కరణలో కౌకుంట్ల రవితేజ, గడ్డం జగన్నాథం, బొల్ల శివ, జగదీశ్, రామునేత, తులసీదాస్, శ్రావన్, విశ్వేశ్వర్, తలాటి రమేశ్, రావిరాల సంధ్యారాణి తదితరులు ఉన్నారు.

## వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి



పరీక్షలు చేయించుకుంటున్న ప్రజలు

మహేశ్వరం, అక్టోబర్ 30: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీఐ ముని తెలిపారు. సోమవారం మండల పరిధిలోని తుమ్మలూరులో అవేర్ స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవేర్ సంస్థ పేద ప్రజలకు అనేక రకాలుగా ఉచిత సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. గ్రామంలో 145 మందికి కామినేని హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచితంగా వైద్యాన్ని అందించి వారందరికి మందులను పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అవేర్ సంస్థ నిర్వహణాధికారి వెంకన్న డాక్టర్లు బాల ఆర్క్, మహంతి, మేనేజర్ బాలక్రిష్ణ ప్రజలు పాల్గొన్నారు.

## మద్యం అక్రమ రవాణాపై కేసులు

మహేశ్వరం, అక్టోబర్ 30: రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మహేశ్వరం ఎక్సైజ్ పోలీసుస్టేషన్‌ల పరిధిలో అక్రమ మద్యంపై కేసులు నమోదు చేయడం జరిగిందని సీఐ వీణారెడ్డి తెలిపారు. మహేశ్వరం ఎక్సైజ్ పోలీసుస్టేషన్ పరిధిలో 41 కేసులు నమోదు చేసి, 16 మందిని అరెస్టు చేశామని తెలిపారు. వారి వద్ద నుంచి 5 లీటర్ల నాటు సారా, 1440 లీటర్ల బెల్లం పానకం, 243 లీటర్ల మద్యాన్ని సీజ్ చేయడం జరిగిందని ఆమె తెలిపారు.

## వాటర్ డిస్పెన్సర్ పంపిణీ



డీడీఎల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని 53 ప్రభుత్వ పాఠశాలకు సుమారు రూ.5 లక్షల విలువైన వాటర్ డిస్పెన్సర్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి సుసింద్రరావు హాజరై తన చేతుల మీదుగా అందజేశారు. డీడీఎల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శరత్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉదయం బ్రేక్‌ఫాస్ట్, భోజనం చేసే సమయంలో విద్యార్థులకు తాగునీటికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండటానికి డిస్పెన్సర్ అందజేయడం జరిగిందన్నారు. –ఆర్కేపురం, అక్టోబర్ 30 :